కలుషముద్దియల సింగారముల్ సహించి
శోకద పతుల కోర్కెలు ఘటించి

గీ॥ దీర్ఘతర ధరణీరుహాగ్ర దీవ్యదరుణ
కిసలయశ్రేణి పైఁ దన కిరణరాజి
పద్మరాగాంకురద్యుతిఁ బాదుకొల్ప
బాల భానుండు దోఁతెంచు పట్టునందు ॥ 11

వ॥ శుద్ధాంత ప్రవేశంబు సేసి యం దొక్కచోట. 12

మ॥ అనిమేషస్థిరదృష్టి విస్మయవిశాలోత్ఫుల్లసంభావనా
వినిబద్ధం బగు నల్లనం బలుకఁ, దన్వీక్షించు న వ్వామలో
చనసౌందర్యము క్రొత్తక్రొత్తై మనకే నాశ్చర్యంబు గల్పింప, సం
జనితోల్లాసవిలాసభాసురముఖాబ్జశ్రీయుతుం డై మదిన్ 13

క॥ అతివ చిరవిస్మృతోద్య
చ్ఛృంగార మను వదనము సమున్నమితవిలసద్భ్రూ
లత మై, నిరవధిచింతా
ప్రశాంత మను నాంతరంబుఁ బ్రకటించెఁ బో ॥ 14

వ॥ అని వితర్కించుచు నెంచియు. 15

శా॥ ద్యూతక్రీడ రుచింప దెప్పు, మృగయోద్యోగంబునుం గానరా,
దీతం డెన్నఁడు నన్నుఁ బాసి చనఁ డెందే నిఁక సుహృద్గోష్ఠి, కిం
కేతారుణ్యవతీవిలోలదృగపాంగవ్యాప్రభావంబు న
చ్చేతో బంధము సేసెనో, యని కడుం జింతించెఁ దా మదిన్ ॥ 16

వ॥ అని యూహించుచుం జేరంబోయి నిజహఠాద్దర్శనంబున సంభ్రాంత
యగు న క్కాంతారత్నంబు సమయసముచిత వర్తనంబుల స్వస్థ
చిత్తం జేయుచు మెల్లన యిట్లనియె. 17

గీ॥ వదనశతపత్రమునఁ జాలువాఱ దేల
పలుకుఁదేనియ? యో శతపత్రనయన!

నట్లుగా దేని యదియు నా యట్లు బ్రదుకుఁ
బతిపునర్దర్శనాశ త న్నట్టి నిలువ ॥ 35

వ॥ అని యక్కాశిరాజపుత్త్రి నిట్టూర్పు వుచ్చుటయు నవ్విభుం డది యట్టిద యని యంగీకరించి వెండియు. 36

చ॥ ప్రణయనిమగ్నమానసుల ప్రాణము లిష్టవియోగదుఃఖదు
ర్వ్రణవికలంబు లై పఱుగువారఁ, దదాశయు నిల్పుఁ, గానినా
డణునిభమధ్య! కైరవిణి య న్నలివారివియోగముణ్, నభో
మణివిరహంబు బద్మినియు, మైనయి సైచి మనంగ నేర్చునే॥ 37

క॥ అని సముచితభాషణముల
వనజాక్షిం దేర్చు న య్యవసరమునందున్
విన నయ్యెఁ గలకలధ్వని
ఘనతరవాదిత్రనాద కలితం బగుచున్ ॥ 38

గీ॥ అంతఁ జెలియును దాను వాతాయనంబు
సేర నొయ్యనఁ జని చూచి, క్షితివిభుండు
విస్మయావిష్టహృదయుఁ డై వెలఁదితోడ
నిట్టు లను గారవంపుసొం పెసక మెసఁగ ॥ 39

సీ॥ దేవి! నీవ జయించితివి గదా! యనె చూడు
మింతి యొక్కతె జీవితేశుఁ బాసి
విరహాగ్నిఁ జొరఁబాఱ వెఱచి చితాగ్నిఁ జొ
చ్చి విశేషుఁ బ్రీతిఁ దా ననుగమింపఁ
బోవు చున్నది పురంధ్రివిశుద్ధప్రేమ
కనుపమానోన్నతి యావహిల్లఁ
బతులందు సతుల కుప్పతిలు తత్ప్రణయమా
హాత్మ్య మిం తని చెప్ప నలవి యగునె?

గీ॥ చితియె మెత్తని పూసెజ్జ, శిఖయె పుష్ప
శరుఁడు, మంటలె గంధరసంపుఁబూత,
లల కృతాంతుండె ప్రియబంధుఁ, డహహా! యిట్టి
మహిమ లన్నియుఁ దద్విభ్రమములు గావె ॥ 40

నేడ్చుసకియలఁ జూచి వాఁ డేగ తేని
క య్యాసత్యఫలం బిట్టి దని వచింప ॥ 53

సీ॥ అచ్చట భూవిభుం డాఖేటరతి మాని
పటకుటీరమునఁ దల్పంబు సేరి
తనపంచియున్న వార్తకు ముందు రానున్న
పరిణామమున దృష్టిఁ బఱపి యుండి
జిత్త మొక్కుమ్మడిఁ జే నెట్టి కలఁచిన
తెఱఁగున లోలోనఁ ద్రిప్పికొనఁగ
నొం డెద్దియును దోప కొంటిమై నిట్టటు
లగుచుండ నెడమక న్నదరుటయును ॥

గీ॥ నడలి యే హితాహితార్థంబు లెట్లును
నెఱుఁగఁజాల కుందు రెల్లవారు
వాని మున్న యెఱిఁగి వాక్రుచ్చు నిజచేష్ట
నవయవములు జడము లయ్యు బళిరె ॥ 54

క॥ అని తలఁచుచు ఘనచింతా
జనితోద్వేగమున నిది భృశంబుగ నాచే
సిన యా దుర్మంత్రమునకు
ననుబంధముఁ దెలుపు చున్కి యని యెఱిఁగి మదిన్ ॥ 55

వ॥ అక్కాశిరాజపుత్రిమనోవృత్తంబు నరయుచు వెండియు నన్నరేశ్వ
రుం డాత్మగతంబున. 56

గీ॥ ఇందువదనకుఁ బ్రియవిరహితము లైన
ప్రాణములు వాయు టది తృణప్రాయ మనుచు
నసదృశప్రణయాకుల మైన హృదయ
మంతఁ గలిగిన దృఢనిశ్చయంబె యగును ॥ 57

గీ॥ కుటిలమతి నయి నేను తద్గుణమునంద
యొకమృషాదోష మూహించి యుందు నేని

నేలం బడి వానిప్రయత్నంబునం గొంతవడికి నొక్కింత కలకదేరి
మఱియును. 64

గీ॥ అంబుజాతాయతాక్షి దేహంబునుండి
యకట! యూర్పులె వెలివోయె నంటి కాని
భర్తృహారిజీవలోకోత్సవములు విధిని
హతము లై పోయె ననవు గేహంబు విడిచి॥ 65

వ॥ అని పలికి మరల మూర్ఛాపరవశుం డై పుడమిం బడి పరిజనప్రయ
త్నంబునం బెద్దప్రొద్దునకు లబ్ధసంజ్ఞుం డై యవ్విభుండు వెండియు.

క॥ కలకంఠకంఠి యయ్యు
జ్వలగాత్రమునుండి యకట! చయ్యన నయ్యా
లలితవిలాసము లెవ్విధి
బలపల నై పోయె, నా యభాగ్యము కతనన్॥ 67

గీ॥ కటకటా! యెట్టు లట్టిక్రాఁగన్ను వాసి
తాదృశం బైన శుభవీక్షితంబు సనియె
నకట! యది యెట్టు లట్టి యాస్యంబువాసి
సమధురస్మితామృతవచస్సంగతి వోయె? 68

వ॥ అని తలంచికొని పలవించి యంత నుత్కంఠ వొడమిన నిప్పు డద్దేవి
యెచ్చట నున్న దని వాని నడిగిన నగరబహిఃప్రదేశంబునకుఁ గొని
పోవంబడు చుండఁ జూచితి నను తదుత్తరంబు వడసి సోద్వేగంబును
సఖేదంబునుం గా నతం డెట్లెట్లా! నా యీప్సితకల్పలత చితాదా
హసముచితయని యొకో బంధుజనుల యీ వ్యవసాయం బని చిత్త
విభ్రమంబునం బరిభ్రమించుచుఁ గ్రోధంబు వొడమినం గటకటా!
యిది యన్నెన్నడును సంభవింపం బోవదని వెండియు. 69

సీ॥ మత్స్యజాపిహిత యస్మత్తనూసహిత య
వ్వరగాత్రి తనులత వార కొట్టు
లం ద్వారిఁ బ్రో[illegible]మితోద్దామశిఖిశిఖం

వ॥ అనిపలికి యాకిత్తమొదలి నుద్దేశించి మఱియుఁ.

గీ॥ కటకటా! కుంకుమము సోకఁ గాంతిచెడుగు
నలరుదండలు వైఁబడ నలత నెంగు
శైశిరారాతపంపు స్పర్శమున నైనఁ
గందువారును, నీమేను కమలయన! 74

ఉ॥ ఆకట! యట్టి యి య్యెడలి కట్టె!, చితానిచితాగ్ద్రిదారున
మ్యకటరణాం, బుదగ్రదహనార్చిరుపానయనోపచారముం
జిక్కని బూదిపూతయును, చెన్నటిపెన్బగధూప మిట్లునా
కెక్కడ వ్రాసితో హతవిధీ! యిది సూచి సహించునుర్వ్యధీ॥ 75

క॥ అని యిట్లు పెక్కుతెఱఁగుల
జననాథుఁడు వగచు చుండఁ జనుదెంచి యశః
ఖని దేవతిలకుఁ డను నా
తనిమంత్రివరుండు వినయతత్పరమతి నై॥ 76

గీ॥ అమ్మహాత్మజ్ఞగుణరాజి యభినుతించి
దైవవిధి నైన పరిణామదశవచించి
భావికర్తవ్యమున దృష్టిఁ బఱపి దేవ!
యాశ్వసిల్లుఁడు, నా నిట్లు లనియె విభుఁడు॥ 77

ఉ॥ వేవరి యాశుభాంగి వెరువెంటని తానును జీవలోకముం
బాసి చనంగ దయ్య! నను భగ్నమనోరథు వీడి పోంటి యా
శ్వాసఁ, మిసీ! యసువ్రజము వారక దానిన కూడముట్టఁబో
నీసున నాగి దుష్టవిధి యేచుచు నున్నది యి త్తెఱఁగునన్॥ 78

సీ॥ అకట! యిం కెక్కడియాశ్వాస మేన యు
త్తెఱఁగునఁ బెనుఁగీడు దెచ్చికొంటి
నేన నాకయి పసిబూని కూపము ద్రవ్వి
కొని వీటఁడితనానఁ గూలిపడితి
నేన కాలాహియాస్యము వట్టి తెఱచి గ్ర

గీ॥ కడు నగాధంబు మనస్స్నేహజలధి యొందు
దేవి! యద్దాని పార మెఱ్ఱిగితివి నీవు
కటకటా! నేడు ఘోరవిఘ్నంబు దొడరి
యందు మునుగుచు మూర్ఛిల్లు చుందు నేను॥ 85

మ॥ కడుసంప్రీతి సనంగమంగళకలాకల్పంబ వై యుంటి వి
ప్పుడ నీ విప్పుడ హృద్విదారణవిధాస్ఫూర్తిం విడంబించె ది,
ప్పుడ సౌభాగ్య సుశ్రీకయుక్తి మదసమ్ముగ్ధుండ నై యుంటి, ని
ప్పుడ నిశ్శ్రీకత జీవకోటి కెడ మై పోతిం జుమీ యింతలోన్ ॥ 86

గీ॥ అనుచు నుద్వృత్తి నున్న య య్యధిపుఁ జేరి
దేవ! దేవికి హుతవహోదేశ మిమ్మ
టంచు బంధుజనంబు ప్రార్థించుట యును
వలదు వల దని యతఁడు తీవ్రముగఁ బలికె॥ 87

వ॥ అలుకవోడమి యాస్మృతిప్రసిద్ధ బగు నిష్కార్యంబున కెట్లు గడంగెద
రీబంధువు లని యామాత్యు సడిగిన నతండు దేవా! యేల యిట్టిని
ర్బంధంబు కోపం బుపసంహరింతం గదే యని సవినయవచనంబులం
బ్రార్థింప నప్పు డ మ్మహీవిభుండు. 88

గీ॥ దైవహతుఁడ నటంచు నన్నలఁగఁ ద్రోచి
కాంత నెమ్మేరు వహ్ని కర్పింతు రేని
హృదయసంరోధమున కోవ కేను నిపుడ
చితిఁ బ్రవేశింతు నిది సునిశ్చితము సుండు॥ 89

వ॥ అని ససంభ్రమోన్మాదంబుగాఁ జితాభిముఖుం డై పఱుగిడుచున్నం
గని చింతావ్యాకులితహృదయుం డైన య మ్మంత్రియు నతనితోడన
పఱుగిడి యత్యాహితం బొండు జరుగకుండం జూచుకొను చుండె
బంధుజనంబులును నెద్దియుం దోపక విషణ్ణహృదయు లై యూఱ
కుండి రివ్విధంబునం బ్రవృత్తం బైన యీ యుత్తమకావ్యంబు నుచితర
చనాప్రచురంబుగా.

చులుకఁ జేసితిగా కెందుఁ గలదె యిట్టి
ప్రకటబహుగుణసుభగ యిప్పాటి దిబ్బ ॥ 29

క॥ ఇది సుగభీరసువిస్తృత
యిది సుదృఢప్రకృతి యిది సుమృదుసుస్పర్శా
స్పద, యిది మనోహరాకృతి,
మదిఁ దలఁకఁగ నిట్టి దిబ్బ మహిలోఁ గలదే! 30

వ॥ అనుటయు సనిర్వేదంబుగా నతండు.

గీ॥ సులభములు సుగుణాధికంబులును నైన
యితరములు పెక్కులుండఁగా కేమి జగతిఁ
బ్రణయమునఁ జూచె! వస్తువిశ్వాసమునకు
నంత పోడమించు వాఁడెయు నేమైనఁ జేయు ॥ 31

క॥ ఇది యధికతరప్రియ మను
మది వస్తువు గుణవిశేషమహిమంబుఁ గను
టది మోహాధీనము స్నేహము
యది గుణసాపేక్ష మై యది గాదు సుమీ! 32

గీ॥ అనుటయును నాగి యోగి! ముగ్ధాత్మకుండ
కేవలస్నేహమూలంబు గా వగవకు
మిది సురక్షిత మై యుండు నేని నాకు
దేహపోషణకార్యంబు దీనికృతము ॥ 33

వ॥ అనుటయు మునీంద్రా! యిది యిప్పుడు వినష్టంబు గాకుండు నేని
యు నెంత కాల ముండం గలయది. 34

గీ॥ కల్పకోటినో, యటుగాక కల్పశతమో,
కల్పమో తదర్ధమో యుండఁ గలది యైనఁ
జేటునకుఁ గొంత శోకింపఁ జెల్లుఁ గాక
ద్విత్రిదివసస్థిరం బగు దీనికేల ॥ 35

క॥ వివిధవిపత్ప్రదమును దు
ర్భవమును నగు నొడలి పొందు పరికింపగ నీ
కవుట యది పాణిపొందం
బువులకు నయినట్లు ; కడువిమోహాకమవుట ॥ 36

వ॥ అట్లైనను లోకం బేల విప్రియంబు దొలంగ ప్రియంబు ననువర్తించెడు
ననుటయు నందులకు విభ్రమం బొక్కటియె కారణం బని యవ్వి
భుండు. 37

క॥ ఇవి యి మ్మెనికిహితవ
స్తువు లివ్వియవి తొలంగి పోక మనస్సహనాశ్రు
ద్భవకారి యను తలంపిది
వివేకవిరహితులౌ మనసు విభ్రమము సుమీ ! 38

క॥ అనఘ ! ప్రియవిషయసౌఖ్యవ
నునుకుం దొలుదొల్త నెంత మురిసెనొ తుదిం ద
ద్వ్యపాతంబున కంతయు
పెనువగలం బొగులు దాని ప్రియ మేమిరినో ॥ 39

గీ॥ అప్రియము రాం చేత సుఖాతిశయము
శోకమే బరమాహ్లాదము ఘటించు
వెనుక ముందను భేదంబు విడువ ప్రియము
నప్రియంబును నగుట మోహజము సువ్వె ॥ 40

వ॥ అని యన్నరేంద్రుండు సెప్పిన నయ్యోగి యది యట్టిద యగుట
నేనును నెఱుంగుదు నైనను నా హృదయం బప్రతీకారపరితాపంబు
గా దురపిల్లెడు నావుడు దత్ప్రతీకారసాధనం బగు వస్తువిచారం బను
నిప్పరమోపాయం బెఱింగియు దాని వినియోగంబునం దసమర్థుండ
నన్న నొండు ప్రతీకారం బెద్ది యుండు నని పలికె నందుల కతండు. 41

గీ॥ కాన మరణమె తత్ప్రతీకార మట్టు
లగుట నిద్దాని హృదయంబునందు దాల్చి
యసువులు దొఱంగి యపలి జన్మాంతరంబు
నందు నేతత్సనాథుండ నగుదు నేను ॥ 42

దదియ నిక్క మైన నవ్విషయేచ్ఛయ
వ్విషయసిద్ధిపిదవ వీగిల కున్న ॥ 117

గీ॥ అట్టు లగుటఁ జెఱకు నట్టు ల విషయముల్
పీ్రితి నరుని బీల్చి పిప్పి చేసి
తనిసి వార్ధకమునఁ దా బెండువఁ జూచి
విరసబుద్ధిఁ దాము వడలి పోవు ॥ 118

వ॥ మఱియును.

గీ॥ అజయు నజము ననుట యాకారకృతభేద
కలనఁ గాని యొండు గాని యట్లు
విషము విషయ మనెడు పేర్పాటు జనమృషా
కల్పితంబ కాని కాదు నిజము ॥ 119

వ॥ వార్ధకంబున విత్పృష్ణుఁడ వైనం జాలు నని యుపదేశించితి వదియు
నుం జెప్పెద వినుము. 120

ఉ॥ పాపపుఁదృష్ణయెల్ల నెలఁబ్రాయమునన్ వెడలింపరానిచో
నోపిక పట్టి యెంత శ్రమ మొందిన నవ్వల వీడి పోవ దు
ద్దీపనకారిచున్వై భువిఁ దృష్ణకు వార్ధక మట్లు గానఁ దా
నేపున దాని నాపయ జయింతు వ టన్నది వట్టిదే సుమీ ! 121

సీ॥ దంతపంక్తికిఁ గల దార్ఢ్యంబుఁ జికురసం
పదకుఁ బ్రాపగు తమోమలినరేఖ
తనరు కన్దోయి తత్తద్గ్రాహకత్వంబుఁ
దనువున కున్న యత్తరుణిమంబు
వాయుష్యమునకు నిం పగు దీర్ఘభావంబు
ననువానిఁ, పటుజరావ్యాధి కతనఁ
బరిభూత మైన యా ప్రాణికిఁ గలవాని,
నకరణస్థితిని నల్లాఁడువాని,

వ॥ అప్పు డమ్మనుజేంద్రుండు తన మనంబున.

చ॥ ఇవె తరలాబ్జపత్త్రినయనాక్షిసరత్పటుకాలకూటకా
టవకుటిలంబులై చను కటాక్షము లియ్యవి మీద బ్రాలినన్
వివశతఁ గొంత సేపు గడు విహ్వల మై యిదె నాదు మానసం
బవిరల మోహసంతమసమందు వడిం బడిపోయె నొక్కటన్॥ 5

గీ॥ అధికదుస్సహా మార ! తొయ్యలుల తరళ
భావభంగురదృక్కిరణపటునిపాత
మది మనంబున సుపిపక్వ మయ్యె నేని
యివ్వివేకవరాక మిం కేమి సేయు॥ 6

క॥ అని తలఁచు చుండఁ బతి యా
ననమునఁ బొడకట్టు మాన్పునం గొంత ముదం
బునఁ బొదలి ప్రాణనాథుం
డనుకూలుం డయ్యెఁ జూత మని చెలి మరలన్॥ 7

క॥ స్మితభంగురమధురంబుగఁ
బతివదనము సూచె నా నృపాలతనయ భూ
పతి చూపు నివారించుచు
నతివకు ని ట్లనియెఁ దొంటియాకృతి దోఁపన్॥ 8

గీ॥ అంతరావృతి దొలఁగిపో వెంతవఱకు
నంతవఱకును జెలుల యానంగి మైన
చారుదృగపాంగభంగి యో ! జలజనయన !
వినుము ! తామసి యగు మసీవృష్టి సుమ్ము॥ 9

క॥ అనుటయు బాష్పజలంబులు
చనుకట్టులఁ దొట్టి పాఱ జలజాయతలో
చన పోదైవమ ? యీ నూ
తనతావకపరిణతిఁ గలం బెట్టి దొకో ! 10

వ॥ అని వెచ్చ నూర్చిన నవ్విభుండు వెండియు.

శా॥ త్యక్తాస్వాదుఁడ నైతి నిప్డు దవసాదత్రాసవిస్ఫూర్తి, ని
ర్ముక్తుం డైనది కామ, మేమిటికి నో ముగ్ధా! స్మితస్ఫార వి
ద్వ్యక్తారళ్యము సూపె దివ్వగిది నిం కేలా వృథాభ్రాంతి స్ని
గ్ధోక్తుల్ ప్రౌఢవిలాపముల్ పనికిరా వాకర్ణింతయుఁ నాయెడన్ ॥ 11

సీ॥ ఆత్మనిర్గమనంబునందు సద్భక్తి
సారంభ మైనప్పు డారంభ మైన
మనసు వోనాడు స మ్మహిమచే
మరువిల్లు నలి యైననాడు మేనకయు నైన
తనువుపై రోసి చిత్తవశీకృతిస్ఫూర్తి
వఱలు న వ్వేళ నూర్వశియె యైన
మాయ జయించి మైమఱచి యు న్నెడ
భావభరిత యై యొప్పు న ప్పడతి యైన ॥

గీ॥ భావజోన్మాదకరణప్రభావకలన
వానిపై లీలఁ బ్రేరేచి వసము చేసి
యిచ్చమై నాకు లోర్పఁ దా నేని నేర్చు?
నింత యెఱుఁగవు నీవు పూర్ణేందువదన ॥ 12

వ॥ అనిన విని యారాజనందన హాప్రియవల్లభ! నీ యుల్లం బిట్టిద యగు
నేని త్తొల్లి జనకాదులకుం బోలె నీకును నీగృహస్థతయందె విజ్ఞానంబు
సులభంబు గా కేమి నావుడు. 13

గీ॥ అమ్మహానుభావు లగు జనకాదు ల
నేకజన్మసిద్ధు లింతి! వార
లెట్టు లున్నఁ జెడరు దేమి జీవన్ముక్తు
లైన వార లేవ? నే నిదేడ? 14

క॥ జలజాక్షి! యపక్వకషా
యుల మగు మనువంటి వారి యుద్యోగంబుల్
గలఁప మతి యొందు తెలుగున
ఫలసిద్ధిం బడయుఁ దగినభంగివి చుమ్మా ॥ 15

గీ॥ నీకుఁ జేయని యుపకార మెద్ది గలదు
దాన య స్వల్పశౌచి జగాన ననిన
నిజమనోనాథుఁ జూచి యస్త్రీలవేణి
యురుతరవ్యాధ దోప నిట్టూర్పు పుచ్చి 31

గీ॥ ఆకట! యన్యోన్యహారివస్త్రమునఁ జేసి
యెసగు నాయా విలాసంబు లెందుఁ బోను
నింతలో ని ద్దురంతంబు లెల్లు వచ్చె
హాతవిధి! యని వలవింప నధిపుఁ డనిను, ॥ 32

చ॥ ప్రియుఁ డిదె యేఁగుదెంచె నిదె ప్రేయసి కన్నుదోయిం జెలంగెడుఁ
దయితుని దృష్టి పంకరుహదామకవృష్టి ప్రియాస్మితంబు ని
శ్చయ మమృతంబు ప్రేమ సమృశంబు వియోగము దుస్సహంబు నా
బయికొను భావముల్ పృథపాకిపయఃపుటురోగిపుష్పముల్ 33

వ॥ అనుటయు న ద్దేవశీలకుండు దేవా! సకలసు... యగు జవ్వనం
బు నిట్లు వ్యాధ యని దూషింపం బోలునే యనవుడు న ద్విభుఁడు
వెండియు 34

సీ॥ వ్యాధి గా కేమి పావన మాన్యనాశగు
గతికిఁ దా నేకాంతకారణంబు
కడు నసహ్యం బైన కామజ్వరముఁ బెచ్చుఁ
గన్నుఁదోయికిఁ జికిల్లు గొలుపు
ఘననితంబోరుహృద్గండదేశంబుల
కుల్బణం బెక్కించి యుడుకు లార్చు
వివిధంబు లైన దార్వికృతులు కలిగించు
హితుల నత్యంతదుఃఖితులఁ జేయు

గీ॥ గ్రహణి యాదిగ నుండు రోగంబు లెల్ల
నింపకంబుచు జేసిడి దేమి చెప్పుదు?
వాపుఁడుచు నెమ్మనమున విన్నఁ దన మోవ
మంత్రివరుఁ డూఱకుండె న మ్మగువ కలఁగి 35

వ॥ నిజచేటి వాసంతికం బిలిచి యోసీ! నా ముద్దులపట్టిం గొనితెమ్ము
వాని ము న్నిడికొని యార్యపుత్రుని యీ వ్యామోహంబు వారిం
చెద నని యది యట్ల చేయ నామె య క్కుమారుం జంకట నిడికొని
దీనవచనంబులం బ్రభూ! యి ప్పసిపాపని కింక రక్షకు లెవ్వ రనుట
యు న వ్విభుఁడు వైరాగ్యశోకశబలంబుగఁ దన మనంబున 36

చ॥ కల వొక కొన్ని భావములు గాఢవివేకముఁ గొలుపుచ్చుఁ బె
న్బలిమి గలట్టి వట్టి వొక పట్టి నెపమ్ముగ ముట్టి యెంతయుం
బలితము లైనచో మఱి యెవండు తదాంతరభావవేగముం
గెలువఁ గలాఁడ టంచుఁ బరికించు నెడన్ స దివ్వుండు నెమ్మితోన్॥ 37

వ॥ దేవా! దేవి ప్రశ్నంబున కుత్తరం బీయం బోలదే నావుడు నా నృపా
లుండు ॥ 38

చ॥ ఇతఁడు మదాత్మజుం డనెడు నిమ్మెయి నమ్మిక యెట్లు చెల్లు సా
క్షితయు వెలుంగు నాత్మయెడ, గేవలముం జను వన్నచోఁ దనూ
ద్గత మది, దానఁ బ్రొక్షనము కాఁ జదు నాత్మ జనించు టెట్లు? త
త్పితృత ఘటించు టెట్లు వినివృత్తతనువ్యవసాయశాలికిన్॥ 39

వ॥ ఒకవేళ నీ జన్యజనకభావం బాత్మనిష్ఠంబకాఁ దలంతు మేని యు॥ 40

గీ॥ దైవరక్ష్యంబు విశ్వ మంతయుఁ దలంప
దైవసము పేక్షితముఁ గావఁ దరము గాద!
యారయంగ బ్రిమీతకుమారకుల ద్వి
జాగ్రణికిఁ దెచ్చి యిచ్చిన హరికిఁ దక్క ॥ 41

వ॥ అనుటయు న ద్దేవతిలకుండు బాలు నుద్దేశించి కట! కటా! యని
వగచుచు. 42

మ॥ విలసత్స్నేహభరాలసాంతరసుఖావిర్భూతి రాఁ జేరి ని
ట్టలపుంగూర్మి నిజాంకపీఠి నిడి క్రీడాలంబిలోలాలకా
వలిఁ గేలన్ సవరించుచుం దుడుచు రెవ్వా రింక నిబ్బాలు ని
స్తులవక్త్రాంబురుహంబుపైఁ బొలయు పాంసుశ్రేణి వాసోదశన్॥ 43

పాఱియము, దాని కేల వగవం, ధర నుండిన నుండఁ బోయినం
బోయె, నతంబు గాఢసుఖమూర్తి చిదాత్మ వెలుంగుఁ గావుతన్। 57

మ॥ యమసంబంధిని యాజ్ఞ నే రెఱుఁగ రాహా! యెందు రాజ్యాదిభో
గము లెన్నెన్ని నరులం త్యజించునవియే కావయ్య' మోనంపుభో
గములం జిక్కక యేమ వాని నువివేకస్ఫూర్తి మున్మున్న వే
తెమలింపం గలవార మైన నది యెంతే మేలు సేకూర్పదే? 58

సీ॥ స్వనికల్పనస్ఫూర్తి సంకల్ప మను శిల్పి
చిదోవ్యోమపట్టికఁ జేర వ్రాసి
పెనుపారఁ జూపు నిర్భిత్తికం బైన వి
చిత్రచిత్రము యీ యశేషజగము
ఘనులు కొంద ఱిది నీర్ష్యస్వప్న మందురు కొం
దఱు దీని మాయావిధాన మంద్రు
కొంద ఱి య్యది నభోగోచరనగరిగా
భావింతురు దీని కై పఱవ నేల

గీ॥ యని సదుత్తర మిచ్చిన వాన్మ మెచ్చి
సంయమీంద్రుండు నిర్వాణశాలిజీవ
కోటిఁ గడుమేటి వై యొప్పుఁ గొఱలె దనుచు
సచివవరుఁ జూచి తనదు నిశ్చయము సెప్పి॥ 59

వ॥ ఇఁక నిర్బంధంబునం బ్రయోజనంబు లేను రాజ్యంబునకు రాజపు
త్రుం బట్టంబు గట్టి సుఖం బుండు మేనును రాజతోడం గూడి త్రా
త్రార్థి నై యిందు వసించి యుండెద ననుటయు న మ్మంత్రివరుండు
నిట్టూర్పు నిగుడం జేయు నది లేక మహాప్రసాదం బని యందుల
కంగీకరించె నంత నితాంత చింతాక్రాంతహృదయ యై యేడ్చుచున్న
రాజపత్ని నుచితవచనంబుల నూరార్చి రాజుం జూచి కుమారా!
యింకను నీ కె య్యది ప్రియంబు కోరు మనవుఁడు దేవా! యింత
కంటెను బ్రియం బొందుగలదే యని యూఱకుండుటయు న మో
ఘవచనుం డగు నా సిద్ధపుంగవుం డి ట్లనియె. 60

